వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా సాగింది. నిర్ణయించిన తేదీ ప్రకారం ఈ నెల 21న జరగాల్సిన సమావేశం ఎందుకు వాయిదా వేశారో చెప్పాలంటూ బీజేపీ కార్పొరేటర్లు మేయర్ దండు నీతూకిరణ్‌తో వాగ్వాదానికి దిగారు. మేయర్ లిఖిత పూర్వకంగా వివరణ ఇస్తేనే సమావేశం సాగుతుందని కార్పొరేటర్లు పేర్కొనగా మరోసారి ఇలాంటివి జరగవని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. కాగా సమావేశంలో మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అంటేనే అవినీతికి కేరాఫ్‌గా మారిందని అన్నారు.

- 21న జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేయడంపై మేయర్‌తో బీజేపీ కార్పొరేటర్ల వాగ్వాదం
- 68 అంశాలతో ఎజెండాపై చర్చ, ఆమోదం
- మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం


సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు, అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మేయర్ ఛాంబర్‌లో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభంలోనే నిర్ణయించిన తేదీ ప్రకారం ఈ నెల 21న జరగాల్సిన సమావేశం ఎందుకు వాయిదా వేశారో చెప్పాలంటు బీజేపీ కార్పొరేటర్లు మేయర్ దండు నీతూకిరణ్‌తో వాగ్వాదానికి దిగారు. 21న శుక్రవారం కావడంతో మైనార్టీ కార్పొరేటర్లు హాజరు కారనే ఉద్దేశంతో సమావేశం నిర్వహించలేదని తెలుపగా మరోసారి యోగా దినోత్సవం ఉందని తెలపడంతో మేయర్ దాటవేత తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ముగ్గురు కార్పొరేటర్లు రాకపోతే కౌన్సిల్ సమావేశాన్ని ఎలా రద్దు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ లిఖిత పూర్వకంగా వివరణ ఇస్తేనే సమావేశం సాగుతుందని కార్పొరేటర్లు పేర్కొనగా మరోసారి ఇలాంటివి జరగవని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.

సమావేశంలో ముందుగా 68 అంశాలతో కూడిన ఎజెండాపై సభ్యులు చర్చ జరిపి ఆమోదం తెలిపారు. నగరంలో 60 డివిజన్లకు ప్రత్యేకంగా మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మేయర్ నీతూకిరణ్ పేర్కొన్నారు. ఒక్కో డివిజన్‌కు రూ.10లక్షల చొప్పున మంజూరైనట్లు చెప్పారు. కార్పొరేటర్లు ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.


మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్

నగర అభివృద్ధికి కృషి చేస్తాం

నగర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌న్నారు. అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. నగర అభివృద్ధికి నిధులు తెస్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. రెండు నెలల్లో సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్, కమిషనర్ మకరందు, డిప్యూటీ మేయర్ ఇద్రిస్‌ఖాన్, బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ మున్సిపల్: ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాదు కార్పొరేషన్ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. అన్ని శాఖల్లో అవినీతి జరుగుతోందన్నారు. బడ్జెట్ చూస్తే రూ. కోట్ల కేటాయింపు ఉందని కానీ పనులు అలా జరగడం లేదన్నారు. శానిటేషన్-హెల్త్‌లో వందల మంది కార్మికులు ఉన్నా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందన్నారు. వర్షాలు పడుతున్నందున లోతట్టు ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు, చెరువులు కబ్జాకు గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రశ్నించారు. కబ్జాలను అరికట్టాలన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు ప్రజా సమస్యలపై, పాలనపై దృష్టి పెట్టాలన్నారు. ఇందూరును స్మార్ట్ సిటీ చేయడమే తన లక్ష్యమన్నారు.



అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిన్నోల్ల నర్సయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలానికి ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మరో కేజీబీవీ మంజూరు చేయాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో రేషన్ దుకాణాలకు ఇన్‌చార్జిలు ఉండరాదని తక్షణమే ఖాళీల వివరాలతో నివేదిక అందించాలని తహసీల్దార్ ప్రభాకర్‌కు సూచించారు. పోడు భూముల సమస్యపై సంయమనం పాటించాలని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పట్టాలు ఉండి కబ్జాలో ఉన్న వారు సాగుచేసుకుంటే అడ్డుకోవద్దని అటవీశాఖ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి ఇందిర, వైస్ ఎంపీపీ సాయిలు, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లీలో అక్రమంగా ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లాసహాయ కార్యదర్శి భాస్కర్ డిమండ్ చేశారు. నగరంలోని పీవైఎల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గడిచిన నెల రోజుల క్రితం పోలీస్ శాఖ నగరంలోని ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారులపై దాడులు నిర్వహించిన కోటగల్లీలో ఉన్న వ్యాపారులు మళ్లీ మితిమీరిపోతున్నారని వాపోయారు. పేదల అవసరాలను ఆసర చేసుకొని అధికంగా వడ్డీ వసూలు చేస్తున్నారని దీంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇకనైనా అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, నాయకులు రాజు, జి రమేశ్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి: విప్లవోద్యమ నాయకుడు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి డీవీ కృష్ణ స్మారక స్థూప ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్లను నగరంలోని డీవీకే నగర్‌లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నగర కమిటీ సభ్యులు శనివారం ఆవిష్కరించారు. 50 ఏళ్ల జీవితమంతా విప్లవోద్యమం నిర్మించటానికి ఆయన ఎంతో కృషి చేశారని, ఆయన సేవలకు గుర్తుగా స్మారక స్థూపాన్ని నిర్మించాలని పార్టీ నిర్ణయించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయగౌడ్, సంధ్యారాణి, విఠల్, సాయిబాబా, అమూల్య, లలిత, వంశీకృష్ణ, గంగాధర్, సందీప్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నగర కార్యదర్శి సుధాకర్

డీఈవోకు సన్మానం

నిజామాబాద్‌అర్బన్: పదోన్నతులు పొందిన టీచర్లు డీఈవో దుర్గాప్రసాద్‌ను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉర్దూ భాష పండితులకు అప్‌గ్రేడేషన్ పదోన్నతులలో జరిగిన అన్యాయం గురించి పై అధికారులకు తెలిపి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జమీలుల్ల, కార్యదర్శి రమణ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంట్యాల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి తొగరి రాజేశ్వర్, నిరంజన్, నాగభూషణం, జాకీర్ హుస్సేన్, ఖాజామొయిన్, మోనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


డీఈవోను సన్మానిస్తున్న భాషా పండితులు

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



ఇందల్వాయి: ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేస్తూ ఇందల్వాయి పీహెచ్‌సీ ప్రధాన వైద్యుడు సంతోష్‌కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్లకు ఇబ్బందిగా ఉన్న పరీక్ష విధానాన్ని రద్దు చేసి, రూ. 18 వేల గౌరవ వేతనం అందించాలని, అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆశ వర్కర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, గంగలక్ష్మి, సరిత, నిర్మల, ప్రమీల ఉన్నారు.

బండి సంజయ్‌ని కలిసిన నాయకులు



ఇందల్వాయి: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి కరీంనగర్‌కి వచ్చిన ఎంపీ బండి సంజయ్‌ని ఇందల్వాయి బీజేపీ మండల నాయకులు ఆయన నివాసంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు వేములవాడలో పూజలు చేశారు. లోకాని గోపి, అశోక్, సక్కి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఇందల్వాయి: మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుట్ట గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా సామ రవి, కోశాధికారిగా దొంతుల గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎల్‌బీసీ గంగాధర్, గాండ్ల శ్రీనివాస్, సంబారు విఠల్, గౌరవ అధ్యక్షులుగా సంబారు మోహన్, గడ్కోల్ శ్రీనివాస్, పులి సాగర్ ఎన్నికయ్యారు. మున్నూరు కాపుల ఐక్యత, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

ధర్పల్లి: నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యా విధానాన్ని నిర్వీర్యం చేస్తోందని పేర్కొన్నారు. నాయకులు అనిల్, దామోదర్, మమత పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

పరీక్షను రద్దు చేయాలి

ఖలీల్‌వాడి: విద్యావ్యవస్థపై ప్రధాని మోదీ చూపెడుతున్న నియంత వైఖరి మార్చుకోవాలని, నీట్ పరీక్షను రద్దు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడారు. ఎంపీ అర్వింద్ ఇంటి ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్, కర్క గణేశ్, అనిల్ కుమార్, నజీర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలలో గంటల ప్రాతిపదికన బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, పాఠశాల విద్యార్థులకు బోధించేందుకు పీజీ, బీఈడీ విద్యార్హత కలిగిన పీజీటీ రసాయనశాస్త్రానికి సంబంధించిన అభ్యర్థులు ఈ నెల 25లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9866665604ను సంప్రదించాలన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,900	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	67,247	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	56	70	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	120
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	60	90	గోబిపువ్వు	30	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	110	గోరుచిక్కుడు	60	90
పుదీనా	60	90	చిక్కుడుకాయ	90	120
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మహారాజ(తెలుగు)- 1.45, 4.40, 7.35, 10.3
స్క్రీన్-2	ఓమైగాడ్(తెలుగు) - 11.10,4.35 ప్రభుత్వ జూనియర్ కళాశాల (తెలుగు)-1.40 నింద (తెలుగు) - 7.30, 10.25
స్క్రీన్-3	మనమే (తెలుగు)- 1.35, 4.40, 10.30 సందేశం (తెలుగు) - 7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మహారాజ(తెలుగు)-11.05, 4.30, 7.35, 10.40-మరణం(తెలుగు)-2.10
స్క్రీన్-2	ఇన్‌సైడ్ అవుట్-2(3డీ ఇంగ్లీష్)-11.30 5.05, ఏ (తెలుగు)-1.50 జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ (హిందీ)- 7.25 ముంజ్య(హిందీ)- 10.35
స్క్రీన్-3	ఓ మైగాడ్ (తెలుగు) - 11.15, 7.55 హనీమూన్ ఎక్స్‌ప్రెస్ (తెలుగు) - 2.00 హరోంహర (తెలుగు) - 4.40 చందు చాంపియన్ (హిందీ) - 10.40
స్క్రీన్ -4	ఇట్లు మీ సినిమా (తెలుగు) - 11.45 నింద(తెలుగు)-2.20,7.50 ప్రభుత్వ జూనియర్ కళాశాల (తెలుగు)-5.00 మనమే(తెలుగు)-10.30
దేవి	మహారాజా (తెలుగు)
నటరాజ్	చందు చాంపియన్ (హిందీ)
విజయ్	నింద (తెలుగు)

చెత్తకు నిలయంగా దొండ్ల వాగు


దొండ్ల వాగులో పేరుకుపోయిన వ్యర్థాలు

సిరికొండ: మండల కేంద్రానికి సమీపాన ఉన్న దొండ్ల వాగు చెత్తకు నిలయంగా మారింది. సిరికొండ, మైలారం గ్రామాల పరిధిలో ఉన్న ఫాస్ట్ ఫుడ్, టిఫిన్, జ్యూస్ సెంటర్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు తమ వ్యాపారాలకు సంబంధించిన వ్యర్థాలను దొండ్ల వాగులో పారవేస్తుండటంతో చెత్తతో నిండిపోతోంది. వాగు వద్దకు రాగానే ఆ వ్యర్థాలతో వెలువడే దుర్గంధంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే. వ్యాపార వర్గాలు తమ వ్యర్థాలను జీపీకి చెందిన చెత్త ట్రాక్టర్‌లో వేయకుండా వాగులో పారవేస్తుండటంతో డంపింగ్ యార్డు మాదిరి చెత్త పేరుకుపోయింది. ఈ వాగు అవతలే సిరికొండ గ్రామానికి చెందిన వైకుంఠధామం ఉంది. అంత్యక్రియల సమయంలో చెత్తతో, దుర్గంధంతో ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులో చెత్త పారవేయడంపై ఇరు గ్రామ పంచాయతీల వారు పట్టించుకోకపోవడంతో వ్యాపారవర్గాల వారు ఆడిందే ఆటగా మారింది. వాగులో చెత్త వేస్తున్న వారిపై జీపీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పనులను వేగవంతం చేయాలి

రెంజల్/ఎడపల్లి(బోధన్): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని జెడ్పీ సీఈవో ఉష పేర్కొన్నారు. రెంజల్ మండలంలోని కూనేపల్లి జెడ్పీ, ఉన్నత పాఠశాలల్లో, ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీ ఫారం, బాపు నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. కమిటీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనుల ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలను అందించేందుకు అవసరమై నిధులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

త్వరితగతిన పనులను పూర్తి చేయించేందుకు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం రెంజల్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవోలు శ్రీనివాస్, శంకర్, ప్రధానోపాధ్యాయులు అనురాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఊర చెరువు కట్టపై ఉన్న గంగమ్మ ఆలయ జాతరను గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గంగామాత శివుని మూలవిరాట్ విగ్రహాలను పల్లకీలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. భక్తులు పల్లకి చుట్టూ జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ధర్పల్లి ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

ఘనంగా గీత యజ్ఞం



నిజామాబాద్‌అర్బన్: జేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గీత భవనంలో శనివారం గీతయజ్ఞం నిర్వహించారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యజ్ఞం ప్రాముఖ్యత, విశిష్టత గురించి జనగామ చంద్రశేఖర్ వివరించారు. కార్యక్రమంలో మేడిచర్ల ప్రభాకర్‌రావు, లక్ష్మీనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

బాలికల హాస్టల్ ఘటనపై చర్యలు చేపట్టాలి

నిజామాబాద్‌అర్బన్: తెయూ బాలికల వసతి ఘటనపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెయూని నిత్యం వీసీ సందర్శించాలని అన్నారు. ఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్తిక్, సాయినాథ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై మోదీ బాధ్యత వహించాలి



నిజామాబాద్‌అర్బన్: నీట్ పేపర్ లీకేజీకి ప్రధాని మోదీ బాధ్యత వహించాలని ఎస్ఎఫ్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణు డిమాండ్ చేశాడు. నగరంలోని నారాయణ కళాశాలలో శనివారం నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సంతకాల సేకరణ చేపట్టారు. పేపర్ లీకేజీతో లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుందని బాధ్యులను గుర్తించి శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో శివ, నిఖిల్ రెడ్డి, అక్షయ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహారపాత్రలతో ఏబీవీపీ నిరసన



తెయూ(డిచ్‌పల్లి): తెయూలోని ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో రాత్రి భోజనం నాసిరకంగా వండటంతో వసతి గృహంలోని విద్యార్థులు ఆహార పాత్రలతో ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నాకి దిగారు. రాత్రి భోజనం కోసం చేసిన మిల్ మేకర్ కూరలో మొత్తం నీరే ఉందని ఎలాంటి నాణ్యత లేకుండా వంటలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అధికారులు స్పందించాలి



నిజామాబాద్‌అర్బన్: తెయూ బాలికల హాస్టల్‌లో భోజనంలో బల్లి పడితే అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించని కేర్ టేకర్లపై రిజిస్ట్రార్ యాదగిరి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్, నగర అధ్యక్షుడు గణేశ్, వేణు, రాజు, నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రెసిడెన్సీ పాఠశాల చైర్‌పర్సన్ నల్ల శమంతరెడ్డి సూచించారు. మండలంలోని మోపాల్ శివారులోగల ప్రెసిడెన్సీ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సీబీఎస్ఈ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఉత్తమ ప్రతిభ కనబర్చి 480/500 మార్కులు సాధించిన విద్యార్థి పి విరాజ్‌ను శమంతరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయంలో వరద పాయసం

బాల్కొండ: వర్షాలు సమృద్ధిగా కురువాలని వీడీసీ ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో శనివారం వరద పాయసం సమర్పించారు. ఆలయంలో వర్షాలు కురువాలని కోరుతు ప్రతి సంవత్సరం ఆలయంలో వరద పాయసం సమర్పిస్తామని వీడీసీ సభ్యులు తెలిపారు.